క్లుప్తంగా

అసభ్యకరమైన పోస్టులు పెడితే క్రిమినల్ కేసులు

ఎస్ఐ ఎం.షఫీ



క్రోసూరు: సోషల్‌మీడియా, ఇన్‌స్టాగ్రామ్, స్టేటస్‌లలో ఎవరైనా అసభ్యకరమైన పోస్టులు పెట్టినా, పార్టీలపై, వ్యక్తిగతంగా, గ్రూపులుగా, కులపరంగా, మతపరంగా, రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెడితే వారిపై క్రిమినల్ కేసులు పెట్టటం, రౌడీషీట్‌లు తెరవటం జరుగుతుందని క్రోసూరు ఎస్ఐ ఎం.షఫీ గురువారం తెలిపారు. మండలంలోని అందుకూరు గ్రామానికి చెందిన వ్యక్తి సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు పెట్టినందుకు క్రిమినల్ కేసు పెట్టినట్లు ఎస్ఐ తెలిపారు. కావున చట్టవ్యతిరేక పనులకు ఎవరూ పాల్పడవద్దని తెలిపారు. మండలంలో 144 సెక్షన్ కొనసాగుతుందని, ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వచ్చే వరకు కొనసాగుతుందని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు



బొల్లవరం(ముప్పాళ్ళ): ద్విచక్ర వాహనాన్ని వెనుకగా వస్తున్న మరో ద్విచక్ర వాహనం ఢీకొన్న ప్రమాదంలో ముగ్గురికి గాయాలైన ఘటన మండలంలోని బొల్లవరం అడ్డరోడ్డు వద్ద గురువారం జరిగింది. ఘటనకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ముప్పాళ్ళ మండలం బొల్లవరం గ్రామానికి చెందిన బక్కా శివయ్య టీవీఎస్ ఎక్స్‌ఎల్‌పై సత్తెనపల్లి నుంచి ఇంటికి వెళ్లే క్రమంలో బొల్లవరం అడ్డరోడ్డు వద్ద మలుపు తిరుగుతుండగా సత్తెనపల్లి నుంచి ద్విచక్రవాహనంపై యువకులు వేగంగా వెనుక నుంచి ఢీకొట్టి కింద పడ్డారు. ఈ ప్రమాదంలో బక్కా శివయ్యకు గాయాలయ్యాయి. మరో ద్విచక్రవాహనంపై ఉన్న నరసరావుపేట ఎన్‌జీవో కాలనీకి చెందిన నాగోతు అశోక్, సంతమాగులూరు మండలం మక్కెనవారిపాలెంకు చెందిన జాగర్లమూడి చిరంజీవిలకు గాయాలయ్యాయి. చిరంజీవి తలకు బలమైన గాయమైంది. గాయపడిన ముగ్గురిని చికిత్స నిమిత్తం నరసరావుపేట, సత్తెనపల్లి ఏరియా వైద్యశాలకు తరలించారు.

శ్రీలక్ష్మీ నరసింహస్వామికి ప్రత్యేక పూజలు

నకరికల్లు: స్థానిక కొండపై స్వయంభువుగా వెలసిన ఆదిలక్ష్మి చెంచులక్ష్మీ సమేత శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి కల్యాణ వేడుకల్లో భాగంగా స్వామి వారి పవళింపు సేవ శాస్త్రోక్తంగా జరిపిస్తున్నారు. అర్చకులు కొడవటికంటి మధుసూదనాచార్యులు ఆధ్వర్యంలో గురువారం స్వామి వారి ఉత్సవమూర్తులకు విశేష అలంకరణ చేసి ప్రత్యేక పూజలు చేశారు. కొండపై గల ఆలయంలో వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ కల్యాణ వేడుక జరిపించారు. కల్యాణం నాటి నుంచి 16 రోజుల పండుగ వరకు పవళింపు సేవ కార్యక్రమాల్లో భాగంగా ప్రతిరోజు భజన బృందంచే భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా అర్చకులు కొడవటికంటి మాట్లాడుతూ మే నెల 23న కల్యాణ వేడుక జరిపించామని జూన్ 7వ తేదీ వరకు ప్రత్యేక పూజలు చేసి 16వ రోజున వసంతసేవ, విశేష కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలి

ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శ్యాంసన్

పెరికపాడు(క్రోసూరు): పల్నాడు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ మలేరియా అధికారి ఆదేశానుసారం జూన్ మాసం మలేరియా వ్యతిరేక మాసోత్సవంగా ప్రకటించిన సందర్భంగా గురువారం క్రోసూరు మండలం పెరికపాడు తండాలో మలేరియా వ్యతిరేక మాసోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శ్యాంసన్ మాట్లాడుతూ ఇంటి చుట్టు పక్కల నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. విధిగా దోమతెరలు వాడాలన్నారు. అలాగే ఖాళీ పాత్రల్లో నీటి నిల్వలు లేకుండా చేయాలన్నారు. ఈ సందర్భంగా మలేరియా సబ్ యూనిట్ అధికారి షేక్ బేగ్ మాట్లాడుతూ రెండు మూడు రోజులకు మించి జ్వరంతో బాధపడుతున్న వ్యక్తులు సమీపంలోని ఆరోగ్య కేంద్రంలో సంప్రదించాలన్నారు. విధిగా ఫ్రైడే డ్రైడే పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ షేక్ అమీర్, ఆరోగ్య కార్యకర్త మల్లేశ్వరి, గ్రామ కార్యదర్శి వెంకయ్య, అంగన్‌వాడీ టీచర్ మాధవి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

60 ఏళ్లు నిండిన వారికి బీసీజీ టీకా

రాజుపాలెం: మండలంలోని అన్ని గ్రామ సచివాలయాలలో క్షయవ్యాధి రాకుండా టీకాలు వేసే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ వెంకట కృష్ణకుమార్ తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం 60 ఏళ్లు నిండిన వారికి టీకాలు వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కృష్ణకుమార్ మాట్లాడుతూ 60 ఏళ్లు పైబడిన వారికి, షుగర్ ఉన్న వారికి, ఐదేళ్ల లోపు క్షయవ్యాధికి గురైన వారికి, వయస్సుకు తగ్గ బరువులేని వారికి, పొగతాగే అలవాటు ఉన్న వారికి బీసీజీ వ్యాక్సిన్ వేస్తామని తెలిపారు. ప్రతి గురువారం అన్ని గ్రామ సచివాలయాలలో ఈ వ్యాక్సిన్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఇప్పటి వరకు మండలంలో 1,280 మందికి బీసీజీ టీకాలు వేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ జీవన్‌రావు, ఉషారాణి, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కూటమివైపు మొగ్గిన పట్టణ ఓటరు

- గోపిరెడ్డి విజయావకాశాలను దెబ్బతీసిన వైనం
- కూటమి అభ్యర్థికి 47,297 ఓట్లు, వైఎస్సార్ సీపీకి 28,876 ఓట్లు
- పట్టణంలో కూటమి అభ్యర్థి మెజార్టీ 18,421



సత్తెనపల్లిరోడ్డులోని బీసీ కాలనీ స్కూలులో ఓటువేసేందుకు క్యూలో నిల్చున్న ఓటర్లు (ఫైల్)

నరసరావుపేట: గత నెల 13న నిర్వహించిన సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ నియోజకవర్గ అభ్యర్థిగా పోటీచేసిన డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి విజయావకాశాలను పట్టణ ఓటర్లు దెబ్బతీశారు. దీంతో ఆయన హ్యాట్రిక్ విజయాన్ని కోల్పోయారు. 2014, 2019 ఎన్నికల్లో గెలుపొందిన సమయంలో గ్రామాల ఓటర్లతో పాటు పట్టణ ఓటర్ల ఆదరణ కూడా పొంది ఆయన విజయం సాధించారు. అయితే ఈసారి గ్రామీణ ఓటర్ల ఆదరణ కొంతమేర పొందగలిగినా పట్టణ ఓటర్ల మెప్పు పొందలేకపోయారు. టీడీపీ, జనసేన, బీజేపీలు కూటమిగా ఏర్పడి పోటీచేయటంతో పట్టణ ఓటర్లు అత్యధికంగా కూటమివైపునకు మొగ్గుచూపారు. దీంతో ప్రధాన పార్టీల ఇరువురి అభ్యర్థుల మధ్య వ్యత్యాసం భారీగా వచ్చింది. పట్టణంలో 100 బూత్‌లు ఉన్నాయి. వాటిలో వైఎస్సార్ సీపీ, టీడీపీ కూటమి అభ్యర్థులకు వచ్చిన ఓట్ల వివరాలు ఈవిధంగా ఉన్నాయి.

గోపిరెడ్డికి అండగా నిలిచిన రొంపిచర్ల..

రొంపిచర్ల: సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ రొంపిచర్ల మండలంలో తన పట్టు నిలబెట్టుకుంది. నియోజకవర్గంలోని నరసరావుపేట పట్టణం రూరల్ మండలంలో కూటమికి మెజార్టీ వచ్చినప్పటికీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సొంత మండలమైన రొంపిచర్ల మాత్రం వైఎస్సార్ సీపీకే జై కొట్టింది. మండలంలో డాక్టర్ గోపిరెడ్డికి 2,466 ఓట్ల మెజార్టీ లభించింది. మండలంలోని 27 గ్రామాలలో 53,552 మంది ఓటర్లు ఉన్నారు. వీరందరికీ ఓటు హక్కు వినియోగించుకునేందుకు 64 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేశారు. ఈ బూత్‌ల్లో 46,760 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోలింగ్ శాతం 87.31 గా ఉంది. అయితే పోలైన ఓట్లలో వైఎస్సార్ సీపీ అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డికి 24,368 ఓట్లు రాగా, టీడీపీ అభ్యర్థి చదలవాడ అరవిందబాబుకు 21,902 ఓట్లు వచ్చాయి. వీరిరువురుకు 46,270 ఓట్లు రాగా, పోటీలో ఉన్న మిగిలిన వారికి 490 ఓట్లు వచ్చాయి.

బూత్ నెంబరు	వైఎస్సార్ సీపీ	టీడీపీ కూటమి	మెజార్టీ
101	324	781	457 టీడీపీ
102	178	465	287 టీడీపీ
103	278	806	528 టీడీపీ
104	288	485	197 టీడీపీ
105	316	788	472 టీడీపీ
106	256	720	464 టీడీపీ
107	352	732	380 టీడీపీ
108	192	635	443 టీడీపీ
109	168	381	213 టీడీపీ
110	126	373	247 టీడీపీ
111	205	543	338 టీడీపీ
112	460	608	148 టీడీపీ
113	353	674	321 టీడీపీ
114	288	455	167 టీడీపీ
115	265	346	101 టీడీపీ
116	393	524	131 టీడీపీ
117	310	645	335 టీడీపీ
118	348	494	96 టీడీపీ
119	186	656	470 టీడీపీ
120	171	727	556 టీడీపీ
121	209	526	317 టీడీపీ
122	271	434	163 టీడీపీ
123	327	373	46 టీడీపీ
124	237	636	399 టీడీపీ
125	190	723	533 టీడీపీ
126	211	830	619 టీడీపీ
127	176	337	161 టీడీపీ
128	189	423	234 టీడీపీ
129	214	765	551 టీడీపీ
130	242	770	528 టీడీపీ
131	342	373	32 టీడీపీ
132	247	309	62 టీడీపీ
133	206	476	270 టీడీపీ
134	285	305	20 టీడీపీ
135	270	513	243 టీడీపీ
136	223	458	235 టీడీపీ
137	161	297	136 టీడీపీ
138	170	395	225 టీడీపీ
139	366	563	197 టీడీపీ
140	294	555	261 టీడీపీ
141	200	448	228 టీడీపీ
142	217	433	216 టీడీపీ
143	197	335	138 టీడీపీ
144	98	76	22 వైఎస్సార్‌సీపీ
145	214	174	40వైఎస్సార్‌సీపీ
146	241	496	255 టీడీపీ
147	225	217	08 వైఎస్సార్‌సీపీ
148	171	302	131 టీడీపీ
149	306	209	103 వైఎస్సార్‌సీపీ
150	211	269	58 టీడీపీ
151	446	476	30 టీడీపీ
152	306	355	49 టీడీపీ
153	419	466	47 టీడీపీ
154	476	512	36 టీడీపీ
155	359	573	214 టీడీపీ
156	235	397	162 టీడీపీ
157	304	552	248 టీడీపీ
158	883	137	736 వైఎస్సార్‌సీపీ
159	365	701	336 టీడీపీ
160	250	416	166 టీడీపీ
161	328	353	25 టీడీపీ
162	496	504	08 టీడీపీ
163	222	283	61 టీడీపీ
163ఎ	275	332	57 టీడీపీ
164	302	503	201 టీడీపీ
165	237	454	217 టీడీపీ
166	210	415	205
167	343	358	15 టీడీపీ
168	324	576	252 టీడీపీ
169	346	437	91 టీడీపీ
170	298	363	65 టీడీపీ
171	524	451	73 వైఎస్సార్‌సీపీ
172	328	274	54 వైఎస్సార్‌సీపీ
173	287	266	21 వైఎస్సార్‌సీపీ
174	513	500	13 వైఎస్సార్‌సీపీ
175	383	578	195 టీడీపీ
176	371	339	32 వైఎస్సార్‌సీపీ
177	566	610	44 టీడీపీ
178	344	614	270 టీడీపీ
179	146	555	409 టీడీపీ
180	382	487	105 టీడీపీ
181	315	471	156 టీడీపీ
182	319	649	330 టీడీపీ
183	283	480	197 టీడీపీ
184	315	414	99 టీడీపీ
185	353	275	78 వైఎస్సార్‌సీపీ
186	336	357	21 టీడీపీ
187	202	334	132 టీడీపీ
188	79	399	320 టీడీపీ
189	121	537	416 టీడీపీ
190	154	659	505 టీడీపీ
191	106	487	381 టీడీపీ
192	165	513	348 టీడీపీ
193	350	618	268 టీడీపీ
194	263	807	544 టీడీపీ
195	113	520	387 టీడీపీ
196	230	369	139 టీడీపీ
197	300	159	141 వైఎస్సార్‌సీపీ
198	77	97	20 టీడీపీ
199	692	220	472 వైఎస్సార్‌సీపీ
200	468	237	231వైఎస్సార్‌సీపీ
మొత్తం	28,876	47,297	18,421 టీడీపీ

ఏన్ఎంఎంఎస్ పరీక్షల్లో ప్రతిభ



విద్యార్థిని ప్రసన్న

శావల్యాపురం: స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల్లో 2023–24 విద్యా సంవత్సరంలో జాతీయ ప్రతిభ ఉపకార వేతనాల (ఎన్ఎంఎంఎస్) పరీక్షల్లో తొమ్మిదిమంది విద్యార్థులు ప్రతిభ చూపి అర్హత సాధించినట్లు ప్రధానోపాధ్యాయురాలు బోడ్డపాటి విజయలక్ష్మి గురువారం తెలిపారు. ఈసందర్భంగా మాట్లాడుతూ 8వ తరగతి విద్యార్థిని వీఈవీఎల్ ప్రసన్న180 మార్కులకు గానూ 143 సాధించి మండలంలో ప్రథమస్థానం, జిల్లాలో తృతీయ స్థానం సాధించినట్లు తెలిపారు. గాయత్రి, డి.నాగశివ అంకమ్మ, కె.శ్రీనాగలక్ష్మి, వి.ప్రసన్నాంజనేయులు, ఓర్సు దివ్య, జె.నాగ అఖిల్, వై.అలేఖ్య, ఏవీ కోటేశ్వరరావు విజయం సాధించినట్లు తెలిపారు. అర్హత సాధించిన ఒక్కో విద్యార్థికి రూ.12 వేలు చొప్పున నాలుగు సంవత్సరాలు పాటు కేంద్రం ప్రభుత్వం నగదు అందజేస్తుందన్నారు. ఉపాధ్యాయులు కుమ్మరి శ్రీనివాసరాజు, బెజవాడ నాగేశ్వరరావు, భువనేశ్వరి, రాధాకృష్ణ, రవి, గురుబాబు, సురేష్, అభి, రవి, తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ భవన నిర్మాణ కార్మికుడు మృతి



మృతి చెందిన మక్కెళ్ల రాకేష్

యడ్లపాడు: రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం.. యడ్లపాడు గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడైన మక్కెళ్ల రాకేష్ (24) వ్యక్తిగత పనులపై బుధవారం రాత్రి గుంటూరు వైపు బైక్‌పై బయలుదేరాడు. వంకాయలపాడు సమీపంలో 16వ నంబర్ జాతీయ రహదారిపై తన వాహనం అదుపుతప్పి మురుగుకాల్వలో పడ్డాడు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న 108 వాహన సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని తీవ్రగాయలైన రాకేష్‌ను గుంటూరు జీజీహెచ్‌కు తరలించారు. చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

విత్తనాల కొనుగోలులో జాగ్రత్తలు అవసరం

ఏడీఏ రవికుమార్



శావల్యాపురం: ఖరీఫ్ సీజనులో సాగుకు సన్నద్ధమయ్యే రైతులు విత్తనాల ఎంపిక, కొనుగోలులో జాగ్రత్తలు పాటించాలని ఏడీఏ బోయపాటి రవికుమార్ పేర్కొన్నారు. గురువారం స్థానిక వ్యవసాయ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయశాఖ అనుమతులు ఉన్న డీలర్ల వద్ద నుంచే విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. వ్యాపారి నుంచి తప్పనిసరిగా రశీదును తీసుకోవాలని సూచించారు. కంపెనీ పేరు లేని, లూజుగా కిలోల చొప్పున విక్రయిస్తున్న విత్తనాలను, గడువు దాటిన విత్తనాలు, చినిగిన ప్యాకెట్లు మార్కెటు ధర కంటే తక్కువ ధరకే విక్రయిస్తామని చెప్పే విత్తనాలను కొనుగోలు చేయవద్దన్నారు. రైతులకు అందజేసే బిల్లుపై విక్రయదారుడు పేరు, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే అమ్మకపు నంబరు రైతు పేరు, గ్రామం విక్రయదారుడు సంతకం గడువు తేదీ, బ్యాచ్ నంబరు, నికర తూకం, తదితర వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. అలాంటి బిల్లునే రైతు డీలరు వద్ద నుంచి తీసుకోవాలన్నారు. కొనుగోలు చేసిన ప్యాకెట్లుపై కంపెనీ సీల్ ఉందో, లేదో రైతులు గమనించాలన్నారు.

విత్తన విక్రయదారుడు ఇచ్చే రశీదు క్షుణ్ణంగా పరిశీలించాలని, మొలకెత్తే పూత దశలో లోపాలు కనిపిస్తే వ్యవసాయశాఖ అధికారులకు సమాచారం అందించాలన్నారు. విత్తనం కొనుగోలు చేసిన తర్వాత ముందుగా మొలక శాతాన్ని పరిశీలన చేయాలని, సంతృప్తిగా ఉంటేనే నాటాలని, తద్వారా నష్టాన్ని నియంత్రణ చేయవచ్చన్నారు. విక్రయదారుడు ఇచ్చే బిల్లును పంట పూర్తి అయ్యే వరకు జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని సూచించారు. అరువు పద్ధతిలో విత్తనాలు కొనుగోలు చేసినా బిల్లు ఖచ్చితంగా తీసుకుని, దాచుకోవాలన్నారు. నర్సరీలో మిర్చి నారు తీసుకునేటప్పుడు కూడా రైతులు వారి నుంచి రశీదు పొందటంతో పాటు ఏరకం విత్తనం అయి ఉంటుందో స్పష్టంగా రాయించుకోవాలని సూచించారు.

కొనసాగుతున్న 144 సెక్షన్

ముప్పాళ్ళ: మండలంలో 144 సెక్షన్ అమలులో ఉన్నట్లు ఎస్సై పి.హజరతయ్య గురువారం తెలిపారు. గ్రామాల్లో దుకాణాలు, హోటళ్లు తెరవరాదని, ఎక్కడా నలుగురు గుమికూడి ఉండకూడదని చెప్పారు. ఎన్నికల అనంతరం గ్రామాల్లో ప్రశాంత వాతావరణం నెలకొనే వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. దుకాణదారులు, మండల ప్రజలు, ఆయా రాజకీయ పార్టీల నేతలు పోలీసు శాఖకు సహకరించాలన్నారు.

షాపుల వద్ద జనాలు గుమిగూడవద్దు

ఎస్ఐ షమీర్‌బాషా

రాజుపాలెం: మండలంలో 144 సెక్షన్ అమలులో ఉన్న షాపులు, కిరాణా షాపులు, హోటళ్లు నడుపునేందుకు ఎస్ఐ షమీర్‌బాషా అనుమతించారు. గురువారం మండల కేంద్రంలోను, అన్ని గ్రామాలలో షాపులు తెరిచారు. హోటళ్ల వద్ద, కిరాణా షాపుల వద్ద జనాలు గుమిగూడి ఉండరాదని తెలిపారు. అల్లర్లు జరిగితే షాపుల యజమానులపైనే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

ఖరీఫ్‌కు రైతులు సన్నద్ధం

- దుక్కులు చేసుకోవడంలో రైతన్నలు నిమగ్నం
- భూసారాన్ని పెంచేందుకు లోదుక్కులు ఉపయోగకరం
- కీటక, శిలీంధ్రాలను నాశనం చేయడంలో కీలకం



పొలంలో అరక దున్నుతున్న రైతు (ఫైల్)

సత్తెనపల్లి: డివిజన్‌లోని సత్తెనపల్లి, పెదకూరపాడు నియోజకవర్గాల్లో రైతన్నలు ఖరీఫ్ సాగుకు సిద్ధమవుతున్నారు. పొలాలను దుక్కులు చేసుకుంటున్నారు. మరికొందరు రబీ సీజన్ పంటల వ్యర్థాలను తొలగించే పనుల్లో నిమగ్నమయ్యారు. సత్తెనపల్లి, పెదకూరపాడు నియోజకవర్గాల్లో 134 రైతు భరోసా కేంద్రాలు ఉన్నాయి. రెండు నియోజకవర్గాల్లో సాధారణ సాగు 2,51,509 ఎకరాలు ఉంది. దీనిలో వివిధ రకాల పంటలు సాగు చేసే అవకాశం ఉన్నట్లు వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. మంచి దిగుబడులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

పశువుల ఎరువుతో భూసారం పెంపు

పశువులు, మేకలు, గొర్రెల ఎరువు పంటల సాగులో ఎంతగానో ఉపయోగపడుతుంది. ఇది సేంద్రియ ఎరువులతో సమానం. దీన్ని దుక్కులు దున్నడానికి ముందే పంట పొలాల్లో వేసి దున్నితే చాలా మంచిది. తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించడానికి వీలవుతుంది. దుక్కులు దున్నిన తర్వాత పశువుల పేడ మొత్తం భూమిలోకి వెళ్లి పంట దిగుబడిని పెంచడానికి దోహదపడుతుంది. పంట ఎదుగుదల, మొక్కలు బలంగా ఉండేందుకు పశువుల ఎరువు ఉపయోగపడుతుంది. ఒక ఎకరాకు నాలుగు నుంచి ఐదు ట్రాక్టర్ల పశువుల ఎరువును వినియోగించాలి.

భూసారం పదిలం

సాధారణంగా రైతులు వేసవిలో పశువుల ఎరువును పొలాలకు తరలిస్తుంటారు. అదే సమయంలో ఎండలు ఎక్కువగా ఉంటాయి. అధిక ఎండల కారణంగా పొలంలో జల్లితే వాటిలో ఉన్న పోషకాలు ఆవిరవుతాయి. కాబట్టి పశువుల పేడను పొలంలో కుప్పలు పోసుకోవాలి. భూమిలో తేమ ఉన్న సమయంలోనే వెదజల్లి వెంటనే దుక్కిలో కలియదున్నాలి. దీనివల్ల భూసారం పెరుగుతుంది. సహజసిద్ధమైన లక్షణాలు అందుతాయి. నేలలోని ఆమ్లత్వం, క్షారత్వం, నీటిని నిల్వ ఉంచే గుణాన్ని అదుపు చేసి పోషకాలు మొక్కలకు అందే విధంగా సహాయ పడతాయి. దీంతో రైతులు తక్కువ ఖర్చుతో అధిక లాభాలు సాధించవచ్చు.



దుక్కులు దున్ని సాగుకు సిద్ధం చేసి ఉంచిన పొలం

ఇలా దున్నాలి

పొలాన్ని ఎలా పడితే అలా దున్నడం వల్ల సాగు చేసే పంటలకు నష్టం వాటిల్లుతుంది. రైతులు వేసవికాలంలో మెట్ట భూములను వానా కాలంలో సీజన్ కోసం సన్నద్ధం చేస్తుంటారు. మెట్ట ప్రాంతాల్లో భూమి వాలుకు అడ్డంగా దుక్కి చేయాలి. ఎందుకంటే వేసవిలో వచ్చే అధిక వర్షాలకు ఎంతో సారవంతమైన మట్టి నీటి వరదకు వాలు ప్రాంతంలోకి కొట్టుకుపోతుంది. వాలుకు అడ్డంగా దుక్కి దున్నితే నీటి ప్రవాహం తగ్గి మట్టి కొట్టుకుపోకుండా ఉంటుంది.

రైతు భరోసా కేంద్రాల్లో రాయితీ విత్తనాలు

రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, పనిముట్లు అందుబాటులో ఉంచారు. రైతులకు రాయితీపై అందజేస్తున్నారు. అలాగే వ్యవసాయ సిబ్బంది పంట సాగు చేసే రైతులకు అవసరమైన సూచనలు, సలహాలను ఇస్తున్నారు. పొలంలో ఏ పంటలు సాగు చేస్తే లాభదాయకంగా ఉంటుందో చెబుతున్నారు. కేంద్రాల్లో మట్టి పరీక్షలు, విత్తన శుద్ధి చేస్తున్నారు.

లోదుక్కులతో ఎన్నో లాభాలు

- భూమిలో తేమ శాతాన్ని పెంచుకోవచ్చు
- కీటకాలు, సిలీంధ్రాలు, వివిధ రకాల కలుపు మొక్కలను నివారించవచ్చు
- భూమిలో ఎక్కువ నీరు ఇంకిపోయేందుకు వేసవి దుక్కులు తోడ్పడతాయి
- పంటలను ఆశించే పొగాపు లద్దె పురుగు, శనగపచ్చ పురుగు, గులాబి రంగు పురుగు, మిడతలను లార్వా దశలోనే అంతం చేయవచ్చు

పోరాటయోధుడు చంద్ర రాజేశ్వరరావు



చంద్ర రాజేశ్వరరావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

చిలకలూరిపేట: ఆదర్శనీయుడు చంద్ర రాజేశ్వరరావు అని సీపీఐ ఏరియా ఇన్‌చార్జి కార్యదర్శి నాగభైరు రామసుబ్బాయమ్మ చెప్పారు. పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో కమ్యూనిస్టు యోధుడు చంద్ర రాజేశ్వరరావు జయంతిని గురువారం నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్ర రాజేశ్వరరావు సీపీఐ జాతీయ కార్యదర్శిగా దేశానికి ఎన్నో అమూల్యమైన సేవలు అందించారని వెల్లడించారు. అంతర్జాతీయ కమ్యూనిస్టు దృక్పథంతో సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమాలను శాంతియుతంగా నిర్వహించారని కొనియాడారు. ఆయనను ఆర్డర్ ఆఫ్ లెనిన్ అవార్డుతో అప్పటి సోవియట్ యూనియన్ సత్కరించిందన్నారు. మరెన్నో దేశాలు ఆయనను గౌరవ అవార్డులతో సత్కరించాయన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొనడంతో పాటు తన సొంతభూములను నిరుపేదలకు పంచిన నిస్వార్థ సేవకుడని కొనియాడారు. అంతరానితనానికి, మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడని పేర్కొన్నారు. సీపీఐ పట్టణ కార్యదర్శి పేలూరి రామారావు, నాయకులు ఆరాధ్యుల రామకృష్ణ, బొంతా భగత్‌సింగ్, బి.లలిత, తోట నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

నలుగురికి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ ప్రదానం



తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ అందుకుంటున్న రమాదేవి

సత్తెనపల్లి: సాహితీవేత్త, కళాకారులైన సత్తెనపల్లికి చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయురాలు డాక్టర్ సరికొండ రమాదేవి, కళాకారులు పొత్తూరి రామకోటయ్య, పి.సత్యనారాయణ రాజు, బెజగం రవికుమార్‌లకు తెలుగు బుక్ ఆఫ్ రికార్డులో చోటు లభించింది. తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ వారిచే ఎన్టీఆర్ జిల్లా వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయంలో రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో వివిధ రంగాల కళాకారులకు ఈ నెల 2న తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ ప్రదానం చేశారు. జాతీయ కళాకారుడు ఉలవపాటి వెంకటరత్నం అధ్యక్షతన జరిగిన రెండు రాష్ట్రాల సాహితీవేత్తలకు, వివిధ రంగాల కళాకారులకు తెలుగు బుక్ ఆఫ్ రికార్డులను ప్రదానం చేశారు. వారిలో సత్తెనపల్లికి చెందిన నలుగురు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ అందుకున్న కళాకారులను పలువురు సాహితీ ప్రముఖులు, వివిధ కళారంగ సంస్థల బాధ్యులు గురువారం ప్రత్యేకంగా అభినందించారు.

మలేరియా వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలి



అచ్చంపేటలో మలేరియా నిర్మూలన అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న పీహెచ్‌సీ సిబ్బంది

అచ్చంపేట: మలేరియా వ్యాధి పట్ల గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని, దోమలు దరి చేరకుండా తగు జాగ్రత్తలు వహించాలని మలేరియా సబ్ యూనిట్ అధికారి మొఘల్ సుభాన్‌బేగ్ తెలిపారు. మలేరియా మాసోత్సవాలలో భాగంగా గురువారం అచ్చంపేటలో పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మలేరియా నిర్మూలన అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడారు. వర్షాకాలం ప్రారంభం కానుందని, ఇంటి పరిసరాలలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, సైడు కాల్వలను శుభ్రపరచుకుని దోమలు చేరకుండా చూసుకోవాలన్నారు. వాడని నీటి తొట్టెలను ఇతర పరికరాలను బోర్లించి ఉంచుకోవాలన్నారు. ఇంటి పరిసరాలలో బురద లేకుండా ఎప్పటికప్పుడు బ్లీచింగ్ చల్లుకోవాలని చెప్పారు. దోమకాటు వలన మలేరియా, డెంగీ వంటి వ్యాధులు ఉద్భృతమవుతాయని చెప్పారు. కలుషిత నీటిని సేవించడం వల్ల కూడా వ్యాధులు వృద్ధి చెందుతాయన్నారు. వీటి నుంచి విముక్తి పొందాలంటే గ్రామస్తులు వైద్యులు సూచనలు పాటించాలని కోరారు. వ్యాధులు రాకుండా చూసుకోవడం మంచిదన్నారు. స్థానిక పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ రాజేష్ కుమార్, డాక్టర్ రాంబాబు నాయక్ పాల్గొన్నారు.